www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 21 నవంబర్ 2024

5



వైఎస్ఆర్

ఎపి ఎన్‌జిఒ నాయకుల సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-కడప అర్బన్



సభ్యత్వ నమోదులో ఎన్‌జిఒ నాయకులు

ఎపిఎన్‌జిఒ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. బుధవారం కలెక్టరేట్లో ఉద్యోగులకు సభ్యత్వం అందజేశారు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు సభ్యత్వం తీసుకున్నారు. ఉద్యోగులు 11వ పిఆర్‌సి బకాయి, డిఎలు, 12వ పిఆర్ ఏర్పాటు, ఐఆర్ గురించి నాయకులను అడిగారు. దీనిపై స్పందించిన నాయకులు తాము జిల్లా వరకే పరిమితమని, రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు చిన్నయ్య, శైలేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాదుల్లా, నాగిరెడ్డి, సాల్మన్, జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర పాల్గొన్నారు.

పరిశ్రమలకు పొలిటికల్ పంచ్

- కొండాపురంలో అదానీ గ్రూపుపై దాడి
- బిజెపి నేతల వైఖరితోనే తిరోగమనం
- అదానీ, రిత్విక్ గ్రూపుల ఫిర్యాదుల పరంపర
- మీనమేషాల లెక్కింపుల్లో పోలీసు యంత్రాంగం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా పారిశ్రామికాభివృద్ధికి రాజకీయ గ్రహణం పట్టింది. రాష్ట్రంలోని కాంగ్రెస్, టిడిపి, కూటమి సర్కార్ల హయాముల్లో పారిశ్రామికావృద్ధి తిరోగమనానికి రాజకీయ నాయకుల స్వార్థపూరిత హూంకరిపులే జిల్లాకు శాపంగా మారాయి. ఫలితంగా ఏటేటా పారిశ్రామికాభివృద్ధి ఎటువంటి పురోగతికి నోచుకోవడం లేదు. జిల్లాలోని లక్షలాది మంది నిరుద్యోగ యువత, వేలాది మంది మహిళలు బతుకుదెరువు కోసం బతకు జీవుడా అని దేశాలు పట్టిపోతున్న దారుణ దుస్థితి రాజ్యమేలుతోంది. ఫలితంగా గల్ఫ్ రాజ్యాల్లో గల్లంతైన మహిళల ఆక్రందనలు, ఉపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లిన నిరుద్యోగ యు వత దుర్భరమైన ఎడారి జీవితాల నిత్యకృత్య వ్యథా భరిత దృశ్యాలు కొల్లలు.

జిల్లాలో బాక్‌మెయిల్ రాజకీయం పతాకస్థాయి చేరుకుంది. దశాబ్దన్నర క్రిందట కాంగ్రెస్ సర్కారు హయాంలో కప్పం కట్ట లేదనే ఉద్దేశంతో యర్రగుంట్లలో కంపెనీ యాజమాన్యాన్ని రైలు పట్టాలపై పడేసి కాళ్లు విరగొట్టడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. అనంతరం కొప్పర్తి పారిశ్రామికవాడలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ముందుకొచ్చిన కంపెనీలో వాటా కోరినట్లు ఆరోపణలు రావడం విస్మయాన్ని కలిగించాయి. తాజాగా మంగళవారం జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం రాగికుంట గ్రామం దగ్గర అదానీ, రిత్విక్ గ్రూపులు 470 ఎకరాల్లో రూ.1,000 కోట్లతో పంప్డ్ హైడ్రో విద్యుత్ ప్లాంట్‌పై స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి కుటుంబీకులు దాడికి తెగబడిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. జిల్లా పారిశ్రా మికాభివృద్ధి అధఃపాతాళానికి పడిపోతోంది. 2014-19 టిడిపి సర్కారు హయాంలో జమ్మలమడుగుకు చెందిన ఇద్దరు టిడిపి అగ్ర నాయకుల మధ్య నీకు రూపాయి, ఆయనకు రూపాయి చొప్పున అప్పటి ప్రభుత్వాధినేతే కాంట్రాక్టు పనుల పంపకాలు చేసిన ఘటన విస్మయాన్ని కలిగించింది. సరిగ్గా దీనికి పూర్వరంగంగానే తాజా ఘటనను చూడొచ్చు. 2024-29 కూటమి సర్కారు హయాంలోనే పంప్డ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ ప్లాంట్ ప్రయత్నాలు చేస్తున్న ఆదానీ, రిత్విక్ గ్రూపులపై ఉద్యోగాల పేరిట దాడులకు పాల్పడడం ఆందో ళన కలిగిస్తోంది. ఇటువంటి విపరీత ధోరణుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్న నేపథ్యం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇద్దరు బిజెపికి చెందిన అగ్రశ్రేణి నేతలే బాధ్యులు కావడం గమనార్హం. ఇటువంటి నాయకుల కారణంగా జిల్లా అభివృద్ధి తిరోగమన బాట పడుతోంది. ఇద్దరూ బిజెపికి చెందిన నేతలే కావడంతో పోలీసులు ప్రేక్షకపాత్రకు పరిమితం కావడం మినహా చేసేదేమీ లేకుండా పోయింది.

ప్రపంచ భూగర్భ బేసిన్‌లో కడప పేరిట ప్రత్యేక బేసిన్ ఉంది. ఇటువంటి బేసిన్‌లోని కడప జిల్లాలో ఖరీదైన సున్నపురాయి, ఐరన్ ఓర్, డోలమైట్, సిమెంట్, యురేనియం, బెరైటీస్ వంటి అతి ఖరీ దైన ఖనిజాలు ఉన్నాయి. ప్రపంచ భూగర్భ బేసిన్‌లో కడప పేరిట ప్రత్యేక బేసిన్ ఏర్పాటు కావడం పరిశ్రమల ఏర్పాటుకు ఎంత అను కూలమో ప్రత్యేకంగా చెప్పాల్సి పని లేదు. ఇటువంటి బేసిన్‌కు పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడానికి రాజకీయ నాయకులే కారణమని తెలుస్తోంది. జిల్లాకు చెందిన పలువురు రాజకీయ నాయ కుల అంతు లేని స్వార్థపూరిత ఆలోచనల కారణంగా ప్రజలకు కడ గండ్లు తప్పడం లేదు. రాయలసీమను పారిశ్రామిక, హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తామనే ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న రాష్ట్ర నాయకుల్లో చిత్తశుద్ధి కొరవడడం మరోశాపంగా మారింది. జిల్లా, రాష్ట్ర రాజ కీయ నాయకుల హ్రస్వదృష్టి కారణంగా ఇటువంటి కడప బేసిన్‌లో పట్టుమని పది భారీ పరిశ్రమలు ఏర్పాటుకు నోచుకోవడం లేదు. గత టిడిపి హయాంలో కొప్పర్తికి ఎనిమిది పరిశ్రమల యాజ మాన్యాలు ముందుకొస్తే ఒక్క పరిశ్రమా ఏర్పాటుకు నోచుకోకపోవ డంలో అంతర్యమేమిటో ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే రాజకీయ నాయకులకు అడ్డుపడడం ఆందోళన కలిగిస్తోంది. పారిశ్రామిక వేత్తలు నాయకులకు కప్పం కట్టాల్సి రావడంతో పారిశ్రామికాభివృద్ధికి ఎటువంటి అవకాశం లేకుండా పోయింది. ఇందుకు గల కార ణాలు ఏమిటని ఆలోచిస్తే రాజకీయ నాయకత్వమే కారణమనే వాద నకు బలం చేకూర్చుతోంది.

కడప 'ఉక్కు' కోసం నిరవధిక దీక్ష చేస్తాం

- కొబ్బరికాయ కొట్టి వినూత్నంగా నిరసన తెలిపిన పిసిసి చీఫ్ షర్మిల

ప్రజాశక్తి-కడప

కడప ఉక్కు పరిశ్రమ అంటే కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేసేందుకే పరిమితమైందని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రులు మారడం కొబ్బరికాయలు కొట్టడం ఇదే తంతుగా మారిందన్నారు. కడప జిల్లా ప్రజల చిరకాల కోరికైన కడప ఉక్కు పరిశ్రమ కటాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అల్టీమేటం ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు చేస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికైనా సిద్ధమని హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ పెట్టాలని విభజన చట్టంలో ఉందని తెలిపారు. బిజెపి ప్రభుత్వానికి పదేళ్ల నుంచి చంద్రబాబు, జగన్ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. 2014లో చంద్రబాబు సిఎం అయ్యాక ఉక్కు పరిశ్రమ కట్టమని బిజెపి చెప్పిందన్నారు. 2019లో ఉక్కు పరిశ్రమకు కొబ్బరికాయ చంద్రబాబు కొట్టారన్నారు. 2019లో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఇంకో స్థలంలో కొబ్బరికాయ కొట్టారన్నారు. పది సంవత్సరాలు ఎంపీగా ఉన్న వైఎస్.అవినాష్‌రెడ్డి ఉక్కు పరిశ్రమ కోసం ఎన్ని సార్లు మాట్లాడారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఎంపీ అవినాశ్‌రెడ్డి ఆదేశాలతోనే అసభ్యకర పోస్టులు పెట్టారని తేలింది, మరి ఆయనను పోలీసులు ఎందుకు అదుపులోకి తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు ఎన్.డి.విజయ జ్యోతి, నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్, కడప అసెంబ్లీ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ బండి జకరయ్య, ధ్రువకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



కొబ్బరికాయ పట్టుకుని విలేకరులతో మాట్లాడుతున్న షర్మిల

వైఎస్ఆర్‌కు షర్మిల నివాళి

వేంపల్లె : మండలంలోని ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్ద షర్మిల నివాళులర్పించారు. బుధవారం వైఎస్ఆర్ ఘాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పులివెందుల సమన్వయ కర్త ధృవ కుమార్‌రెడ్డి, నాయకులు బాలం వెంకటసుబ్బయ్య, వెలూరు శ్రీనివాసులురెడ్డి, వెంకటేష్, పెండ్లిమర్రి కన్వీనర్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

రైతులు, కార్మికుల కోర్కెలు పరిష్కరించాలి

- 26న ఆందోళనను జయప్రదం చేయండి
- రైతు, కార్మిక సంఘాల నాయకుల పిలుపు

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13 కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలలో ఈ నెల 26 దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఎఐటియుసి కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, రైతు సంఘాలు నాయకులు సుబ్బారెడ్డి, భాస్కర్, దస్తగిరిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ముందు దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు పదేళ్ల క్రితం పెట్టిన 15 డిమాండ్లలో ఏ ఒక్క కోర్కెను నెరవేర్చలేదని విమర్శించారు. మధ్య తరగతి ప్రజలు పన్నులు చెల్లించలేక పేదరికంలోకి జారుకుంటున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు మరింత పేదరికంలోకి నెట్టబడడానికి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని చెప్పారు. ఇదే సందర్భంలో కార్పొరేట్లకు రూ.12 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసి ప్రపంచ కుబేరుల స్థానంలో అదానీ, అంబానీలు ఎదగడానికి మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా సహాయపడుతుందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పరిశ్రమలలో కార్మికుల జీవితాలకు భద్రత కల్పించేలా సేఫ్టీ సౌకర్యాలు కల్పించాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి కార్మికులను బానిసత్వం నుంచి విడుదల చేయాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, నష్టపరిహారం చెల్లించాలని, ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలను కల్పించి రోజు వేతనం రూ.600 చెల్లించాలని, విశాఖ ఉక్కు, రైల్వే, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టులు నిరుద్యోగులతో తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26 కడపలో కళాక్షేత్రం నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద జరిగే కార్మిక, కర్షక ఐక్య ధర్నాలో పెద్దసంఖ్యలో నిరుద్యోగులు, కార్మికులు, రైతులు, కౌలు రైతులు, ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, శ్రీనివాసులురెడ్డి, ఎఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా, నగర కార్యదర్శి మద్దిలేటి, సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, రైతు సంఘం నాయకులు మనోహర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భద్రయ్య, కొండయ్య, పకీరప్ప పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయురాలు



ఆందోళన చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు, పేరెంట్స్ అసోషియేషన్ సభ్యులు



గాయపడిన విద్యార్థి అను

ప్రజాశక్తి-కమలాపురం

కమలాపురం పట్టణంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో విద్యార్థినిని వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రకళావతి చితకబాదింది. పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న అను అనే విద్యార్థిపై మంగళవారం వ్యాయామ ఉపాధ్యాయురాలు దాడి చేయగా చేతికి ఉన్న గాజు గుచ్చుకోవడంతో చేతికి రక్త గాయమైంది. వ్యాయామ ఉపాధ్యాయులపై గతంలో కూడా పలు ఆరో పణలు ఉన్నాయి. హాస్టల్‌లో ఉండాలంటేనే తమకు భయమే స్తోందని విద్యార్థులు వాపో తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయురాలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడి విషయంపై ప్రిన్సిపల్‌ను వివరణ కోరగా దాడి విషయం వాస్తవమేనని తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే విద్యార్థిని వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకెళ్లారు. వ్యాయామ ఉపాధ్యాయు రాలుపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని విషయంపై స్పష్టత లేకపోవడంతో పేరెంట్స్ అసోషియన్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయురాలిని వెంటనే బదిలీ చేయాలని, ఆమె పనిచేస్తున్న ప్రాంతానికి పంపాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులు ఇక్కడ ఉండలేని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాయామ ఉపాధ్యాయురాలుపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు.



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న డిఇఒ మీనాక్షి

విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లాలి : డిఇఒ

ప్రజాశక్తి-కడప అర్బన్

విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేయాలని డిఇఒ మీనాక్షి అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సి.పి.బ్రౌన్ గ్రంథాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించారు. సభాధ్యక్షులుగా ఇంటర్ విద్యామండలి రిటైర్డ్ సంయుక్త కార్యదర్శి అలపర్తి పిచ్చయ్య చౌదరి వ్యవహరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని చెప్పారు. పిచ్చయ్య చౌదరి మాట్లాడుతూ గ్రంథాలయాలు స్వాతంత్ర ఉద్యమంలో విజ్ఞాన కేంద్రంగా ప్రజలను చైతన్యవంతులను చేయటానికి ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. జిల్లా ఆడిట్ అధికారి మంజుల వాణి మాట్లాడుతూ సమాచారం గ్రంథాల యాలను సందర్శించడం అవసరమన్నారు. వైవీయూ తెలుగు విభాగం ఆచార్యులు పార్వతి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వార మంచి ప్రవర్తన, మానసిక వికాసం లభిస్తుందని పేర్కొన్నారు. వయోజన విద్యా ఉప సంచాలకులు వి.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ పుస్తక పఠన ఆవశ్యకత తో పాటు టైం షెడ్యులు ను పాటించడం కుడా అంతే ముఖ్యమని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దీన్ గ్రంథాలయ వారోత్సవాలలో జరిగిన అన్ని రకాల కార్యక్రమాలతో పాటు పౌర గ్రంథాలయ శాఖా వారు చేపట్టుతున్న కార్యక్రమాలను వివరించారు. వారోత్సవాల్లో వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు అతిధులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పవన్, బాబ్జి, సుబ్రహ్మణ్యం, మనోహర్, శ్రీనివాస చార్, రామ్ ప్రతాప్, సుబ్బమ్మ లైబ్రేరియన్స్ సురేష్, నవాబ్ జాన్, జేమ్స్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-కడప : దేశ భవిష్యత్తు నిర్మాతలను తయారు చేసే వృత్తి అధ్యాపక వృత్తి అని ఆర్ట్స్ ఉప ప్రధాన ఆచార్యులు డాక్టర్ ఎం.రమేష్ అన్నారు. బుధవారం కళాశా లలోని వాణిజ్య శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీతలు వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, ఉర్దూ అధ్యాపకులు డాక్టర్ వశీవుల్లా భక్తియారిలకు సన్మానించారు. డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో విద్యార్థుల పట్ల మరింత బాధ్యతను పెంచిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన, డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణవేణి, రాధిక, మంజు భార్గవి, లావణ్య పాల్గొన్నారు.



ఉత్తమ అధ్యాపకులను సన్మానిస్తున్న వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు

భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి : సిపిఎం



ఆక్రమించిన భూమిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - బద్వేలు

పట్టణంలోని శివాలయం కుంటను భూ కబ్జాదారులు ఆక్రమించి రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం బద్వేల్ పట్టణ నాయకులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం నాయకులతో కలసి కబ్జాకు గురైన శివాలయం కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న శివాలయం కుంటను ఈ మధ్యకాలంలో భూకబ్జాదారులు విచ్చలవిడిగా ఆక్రమించి రూ.లక్షలు సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. వారిపైన ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో శివాలయం కుంటను ఆక్రమించిన వారిపైన ఆర్‌డిఒకు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించు కోకపోవడం దారుణమన్నారు. రోజురోజుకు చెరువులు సైతం వదలకుండా భూ బకాసురులు కబ్జాలు చేస్తుంటే వారి పైన ఎందుకు చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలో రోజురోజుకు కబ్జాదారులు ఎక్కువైపోతున్నారని వారి పైన చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్, మున్సిపల్ అధికారులపైన కలెక్టర్‌కు ఫిర్యాదులు చేస్తామని తెలిపారు. అధికారులు స్పందించి శివాలయం కుంటను కాపాడి కుంట చుట్టూ ఫినిషింగ్ వేయలన్నారు. లేనిపక్షంలో భూకబ్జాదారులను అరెస్టు చేసేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు మోక్షమ్మ, నాయకులు ఆదిల్, ఉప్పులూరు బాలగురయ్య, బాలస్వామి, పేరయ్య, నరసింహా, ఖలీల్, మాఫీరా, ఖైరున్‌బి, ఫాతిమా మాధవి, చంద్రకళ, ఎస్కే ఫాతిమా, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కేసుల రాజీకి కృషి చేయాలి : జిల్లా జడ్జి

ప్రజాశక్తి - కడప

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా పోలీసు అధికారులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి అన్నారు. బుధవారం పోలీసు అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబా ఫక్రుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ నెల 14వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కారమయ్యే విధంగా పోలీసు అధికారులు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఆర్‌టిసి ఆర్‌ఎంకు 8 సమస్యలు

ప్రజాశక్తి-కడప అర్బన్

డయల్ యువర్ ఆర్టీసీ ఆర్‌ఎంకు 8 సమస్యలు వచ్చాయని ఆర్‌ఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్‌ఎం కార్యాలయంలో డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. చిన్నమండెం, కడప, కమలాపురం, నందిమండలం, మదనపల్లి, సీతారాంపురం పామూరు నుంచి ప్రజలు ఫోన్ చేసి బస్సు సమస్యలను ఆర్‌ఎంకు వివరించారు. వీటిపై స్పందించిన ఆర్‌ఎం సంబంధిత డిపో మేనేజర్లకు పరిష్కార నిమిత్తం పంపినట్లు తెలిపారు.

పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు వహించాలి

ప్రజాశక్తి-కడప

పిల్లల అభవిష్యత్తును ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి హక్కుల కోసం నిలబడాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచించారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ బాలుర గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర గృహం సూపరింటెండెంట్ వీరయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సాంబశివరావు, వైద్యాధికారి లక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ వరమ్మ, సుమిత్ర, సోషల్ ఆక్టివిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న యుఇఇయు, సిఐటియు నాయకులు

విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి: సిఐటియు

ప్రజాశక్తి-కడప అర్బన్ : విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం విద్యుత్ భవన్ వద్ద రాయబార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 పిఆర్‌సి ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. 23,500 మంది విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అన్స్కిల్డ్ కార్మికులకు స్టిల్ చేసి స్కిల్డ్ వేతనం ఇవ్వాలని తెలిపారు. కొత్త ఆపరేటర్లకు పాత ఆపరేటర్లకు సమానంగా జీవితాలు ఇవ్వాలని చెప్పారు. ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ మెన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. మీటర్ బిల్ ఏజెన్సీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని, కార్మికుడి గాని, కార్మిక కుటుంబాల్లో గాని ఏదైనా అనారోగ్య సమస్య, యాక్సిడెంట్లు సమస్య వచ్చినప్పుడు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే వైద్యం అందించాలని పేర్కొన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, విద్యుత్ రెగ్యులర్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి, డిస్కం ప్రెసిడెంట్ శివశంకర్, మైదుకూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సృజన్, బి.సి.కొండయ్య, పొద్దుటూరు డివిజన్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, పులివెందుల సబ్ డివిజన్ ప్రెసిడెంట్ కొండారెడ్డి, కడప డివిజన్ నాయకులు రియజ్, నాయకులు భాస్కర్, శివ, విద్యుత్ కార్మికులు విజయ్ కుమార్ రెడ్డి, వీరయ్య, గిరి, రవి, హుస్సేన్ పీరా, అవుట్సోర్సింగ్ కార్మికులు, మీటర్ రీడర్లు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

బాలికలు అన్ని విధాలా ఆరోగ్యకరంగా ఎదగాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : కిశోర బాలికలు మానసికంగా, శారీరకంగా పరిపూర్ణ మహిళగా ఎదిగితేనే అన్ని రకాలుగా ఆరోగ్యకరమైన భావితరాన్ని, సమాజాన్ని అందివ్వగలుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాసంపై నాలుగవ దశలో జిల్లా స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమంకు హాజరైన ఆయన మాట్లాడుతూ స్త్రీలలో బాలిక దశ నుండి మహిళ దశకు పరిణితి చెందే దశను కిశోరి బాలికలుగా పరిగణించడం జరిగింది. ఈ వయసులో బాలికల్లో శారీ రకంగా, మానసికంగా, సామాజికంగా అనేక మార్పులను ఎదుర్కొనవల్సి ఉంటుందన్నారు. టీనేజ్ బాలికలపై వారి చుట్టూ వున్న వారి ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రుల నుండి వారు స్వతంత్రులుగా ఎదిగే వయస్సు కావడంతో టీనేజ్‌లోని బాలికలు మానసికంగా కొంత అలజడి నెలకొని సమీపంలోని దాదాపు వారి సమాన వయస్సు గ్రూపుల వారి ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. గ్రామ స్థాయిలో మనకు చేరువలో ఉన్న మహిళా పోలీస్, ఐసిడిఎస్ శాఖకు సంబందించిన కౌన్సిలర్లు ఆ ప్రాంతంలోని కిశోరి బాలికల గ్రూపును ఒక గ్రూపుగా గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసి బాలికలతో స్నేహ పూర్వకంగా ఉంటూనే వారి శారీరక, మానసిక స్థితిగతులపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శ్రీలక్ష్మి, జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, ఐసిడిఎస్ ఆర్‌జెడి రోహిణి, డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్‌రెడ్డి, డిఇఒ మీనాక్షి, సోషల్ వేల్ఫేర్ డిడి సరస్వతి, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

జినోమ్ ఎడిటింగ్ సాంకేతికతపై అవగాహన

ప్రజాశక్తి - కడప

జీనోమ్ ఎడిటింగ్ సాంకేతికతపై అవగాహన కలిగి ఉంటే విద్యార్థులు భవిష్యత్తులో పరిశోధనలో మంచిగా రాణించగలరని యోగివేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ చంద్ర ఓబులరెడ్డి అన్నారు. కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ స్టార్ స్టేటస్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం విద్యార్థులకు యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ చంద్ర ఓబులరెడ్డిచే జీనం ఎడిటింగ్ సాంకేతికత, వాటి అనువర్తనాలు అనే అంశంపై ప్రత్యేక అతిధి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ చంద్ర ఓబులరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జీనోమ్ ఎడిటింగ్ సాంకేతిక, వాటి అనువర్తనాలను వివరించారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులకు కలిగిన సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ జీవ సాంకేతిక శాస్త్రంలోని అధునాతన అంశాలైన జీనోమ్ ఎడిటింగ్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల విద్యార్థులలో చదువు పట్ల పరిశోధన పట్ల మరింత ఆసక్తి కలుగుతుందని తెలిపారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జీవ సాంకేతి శాస్త్రంలోని ఈ నూతన అంశాలైన జీనోమ్ ఎడిటింగ్ పట్ల అవగాహన కలిగి ఉంటే విద్యార్థులు భవిష్యత్తులో పరిశోధనలో మంచిగా రాణించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం.వి.సురేష్ బాబు, ఎ. శివరామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



జిఎన్ఎస్ఎస్ కాలువకు నీరు విడుదల

ప్రజాశక్తి - వేంపల్లె

భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండేందుకు పులివెందుల బ్రాంచి కాలువ (పిబిసి) నుంచి జిఎన్ఎస్ఎస్ కాలువలకు ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేశారు. మండలంలోని కత్తులూరు, పాములూరు, అమ్మగారిపల్లె గ్రామాల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న బోర్లు ఇటీవల ఎండిపోయాయి. పంటలు ఎండడంతోపాటు తాగునీటికీ ఇబ్బందులు తలెత్తాయి. సమస్యలను ఆయా గ్రామాల రైతులు బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డికి విన్నవించారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ఇఇ రాజశేఖర్‌ను పిబిసి నుంచి నీటిని విడుదల చేయాలని రైతులు కోరారు. నీటిని విడుదల చేస్తానని ఇఇ హామీ మేరకు బిటెక్ రవి ఆదేశాలతో బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా బిటెక్ రవి, ఎస్.రామమునిరెడ్డి, ఇఇ రాజశేఖర్‌కు రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


సంస్థను ప్రారంభిస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు

రైతుల మన్ననలు పొందుతున్న శివశక్తి గ్రూప్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీ 29ఏళ్లుగా రైతుల మన్ననలు పొందుతోందని చైర్మన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎదురుగా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్‌లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్‌ను, పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్‌ను బుధవారం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ నాణ్యమైన సేంద్రియ, జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ వంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల పురోగతికి, ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు అంది స్తానమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్ జి.హరీష్ బాబు, సీఈవో కే.నరసింహ రావు, వైస్ ప్రెసిడెంట్ శర్మ, జనరల్ మేనేజర్ శివసాగర్ బాబు, రీజనల్ మేనేజర్ రాజశేఖర్, రవీంద్ర శెట్టి, మేనేజర్ సురేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మేదర రవికుమార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన మేదర రవికుమార్‌ను బుధవారం టిడిపి నేతలు సన్మానించారు. కూటమి ప్రభుత్వం ఆయా కార్పొరేషన్లకు డైరెక్టర్ పదవులను కట్టపెట్టింది. ఇందులో భాగంగా వేంపల్లెకు చెందిన మేదర రవికుమార్‌కు రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి జివి రమణ, డివి సుబ్బారెడ్డి, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, కావలి భానుకిరణ్, ఇడుపులపాయ యూనిట్ ఇన్‌ఛార్జి పోతిరెడ్డి శివ, కొనేటి మహేష్, కరీముల్లా, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, మల్లంగి గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంటి, పలువురు టిడిపి నేతలు సత్కరించారు.

పార్టీ పటిష్టతకు సభ్యత్వాలు కీలకం

ప్రజాశక్తి - చాపాడు

పార్టీ ప్రతిష్టత మరింత పెరగడానికి సభ్యత్వాలు ఎంతో కీలక మని టిడిపి ఎన్ఆర్ఐ కువైట్ నాయ కులు తొట్టి అబ్దుల్ కరీం తెలిపారు. కువైట్‌లో ఉన్న ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ పార్టీ అభి వృద్ధికి తన వంతు సొంత గ్రామమైన ఖాదర్‌పల్లిలో 60 సభ్యత్వాలు నమోదు చేయించామ న్నారు. అందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేకంగా అభినందిం చారన్నారు. టిడిపి నాయకులు ప్రతి ఒక్కరూ తమవంతుగా సభ్యత్వాలు చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సభ్యత్వం చేయించడం వల్ల కార్య కర్తలకు బీమా సౌకర్యం ఉంటుందని అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ జన్మదినం సందర్భంగా నాయకులు కానుకగా సభ్య త్వాలు చేసి జిల్లాలో ఆయనను మెదటి స్థానంలో నిలపాలని అబ్దుల్ కరీం కోరారు.


ఎమ్మెల్యేతో తొట్టి అబ్దుల్ కరీం

రాళ్లపై జగనన్న భూరక్ష పేరు తొలగింపు

ప్రజాశక్తి - ముద్దనూరు

గత వైసిపి ప్రభుత్వంలో సర్వే రాళ్లపై ముద్రించిన వైఎస్ఆర్ జగనన్న భూ రక్ష పేరును రాళ్లపై తొలగించినట్లు తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డి తెలిపారు. యామవరం గ్రామంలో బుధవారం జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన సర్వే రాళ్లపై ఉన్న పేరును తహశీల్దార్ ఆధ్వర్యంలో తొలగించారు. జమ్మలమడు డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ హరి పరిశీలించారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బద్వేల్ నుంచి మైదుకూరు వెళ్లే రహదారిపై మండల పరిధిలోని అగ్రహారం చెక్ పోస్ట్ సమీపంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమా దంలో బోయన నారాయణ (53) మృతి చెందాడు. మృతుడు బి కోడూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి. వ్యాపార నిమిత్తం అదే గ్రామానికి చెందిన పరమేష్ అనే వ్యక్తిని వెంటపెట్టుకొని బైకుపై మైదుకూరు వెళుతుండగా ఎదురుగా ఉన్న లారీని ఢీకొనడంతో నారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. పరమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108సాయంతో ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు విచారిస్తున్నారు.


మృతి చెందిన బోయన నారాయణ

గొర్రెలను చంపిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని గురజాలలో నాలుగు గొర్రెలను గుర్తుతెలియని వ్యక్తులు చంపినట్లు బాధితుడు సుధాకర్ తెలిపారు. బుధవారం సాయంత్రం తమ గొర్రెలను మేపుకొని వచ్చిన అనంతరం తమ కాంపౌండ్‌లో వదిలాడు. అనంతరం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రూ.60వేలు విలువచేసే నాలుగు గొర్రెల తలలను కోసి వెళ్లారు. ఈ విషయం గమనించిన బాధితుడు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. గొర్రెలను చంపిన బాధితులను గుర్తించాలని పోలీసులకు విన్నవించారు. తమకు పరిహారం సైతం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.


చనిపోయిన గొర్రెలు

ఆశించిన ఫలితమివ్వని సిపిడబ్ల్యుఎస్

పైపుల లీకేజీతో నీరు కలుషితం - కొన్ని గ్రామాలకు సరఫరా నిలిపివేత - అధికారుల పర్యవేక్షణాలోపమేనని ఆరోపణలు


చిత్రావతి రిజర్వాయరు వద్ద ఉన్న సిపిడబ్ల్యుఎస్

ప్రజాశక్తి - లింగాల

సమృద్ధిగా నీరు ఉన్న సిపిడబ్ల్యుఎస్ (సమగ్ర రక్షిత నీటి పథకం) ద్వారా ప్రజలందరికీ సురక్షితమైన నీరు అందడంలేదు. అధికారుల నిర్లక్ష్యం.. ప్రభుత్వాల పనితీరు వైఫల్యమే నేడు గ్రామీణ ప్రజలకు శాపంగా మారింది పార్నపల్లె బృహత్తర నీటి పథకం నిర్వహణ అధ్వానంగా మారింది. కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పైపులైన్ కావడం, నిర్వహణ సరిగా లేకపోవడంతో లీకేజీలు అడుగడుగునా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీరు కలుషితమవుతోంది. ఈ నీరు తాగి చాలా మంది వ్యాధుల బారిన పడుతున్నారనే ఆరోపణలున్నాయి. పథకం నిర్వహణ నిమిత్తం ప్రతి ఏటా ఖర్చు చేస్తున్న కోట్ల రూపాయల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా మారుతోందనే విమర్శలున్నాయి. ఇందుకు ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమేనని పలువురు ఆరోపిస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న లింగాల మండలం పార్నపల్లె గ్రామ పరిసరాల్లో సిపిడబ్ల్యుఎస్ పనితీరు. పులివెందుల నియోజకవర్గంలోని 112 గ్రామాల ప్రజలకు సురక్షితమైన తాగునీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో లింగాల మండలంలో ఆ పథకాన్ని ఏర్పాటు చేశారు. అయితే పూర్తిస్థాయిలో అనుకున్న మేర ఈ పథకం ప్రజలకు నీటిని అందివ్వడంలేదు. 30 ఏళ్ల క్రితం రూపుదిద్దుకున్న ఈ పథకం నుంచి కేవలం ప్రస్తుతం 34 గ్రామాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతోంది. మిగతా 78 గ్రామాలకు నీటిని సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన పైపులు రంధ్రాలు పడడం, అక్కడక్కడ పైపులు పాడవడంతో వాటి నిర్వహణను గాలికి వదిలేశారు. ఈ నేపథ్యంలో సిపిడబ్ల్యుఎస్ అలంకారప్రాయంగా మారింది. సురక్షిత నీరు అందక గ్రామాల్లో బోర్ల నుంచి వచ్చే ఉప్పునీటిని తాగలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యవసాయ బోర్ల వద్ద నీరు తెచ్చుకొని దప్పిక తీర్చుకుంటున్నారు. మరికొందరు ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ వద్ద డబ్బులు చెల్లించి నీటిని తెచ్చుకుని అవసరాలు తీర్చుకుంటున్నారు. ప్రస్తుతం 34 గ్రామాలకు సరఫరా అవుతున్న నీరు కలుషితంగా వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

నిర్వహణ నిధులు దుర్వినియోగం

సిపిడబ్ల్యుఎస్ నిర్వహణకు ప్రతి ఏటా రూ.కోటి 45 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు అధికారుల లెక్క. ఆ నిధులతో వాటి నిర్వహణను క్షేత్రస్థాయిలో ఆశించిన మేర అధికారులు చేపట్టడంలేదు. కర్నపాపయ్యపల్లె, గురజాల పలు గ్రామాల్లో కలుషిత నీరు సరఫరా అవుతోంది. పులివెందుల రోటరిపురం వద్ద లీకేజీ కారణంగా బొగ్గుడుపల్లె, సిద్ధంరెడ్డిపల్లె, పెద్ద జూటూరు, చింతల జూటూరు గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది.

సురక్షిత నీరు అందించేందుకు చర్యలు

ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడెక్కడ లీకేజీలున్నాయో గుర్తించి, మరమ్మతులు చేయిస్తాం.

- విజయభాస్కర్, ఇఇ, ఆర్‌డబ్ల్యుఎస్


30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన పైపులైన్


రిజర్వాయరు సమీపంలో లీకేజీతో వృథాగా పోతున్న నీరు

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు


చక్రాయపేట : బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ కృష్ణయ్య

ప్రజాశక్తి - చక్రాయపేట

గ్రంథాలయాల ద్వారా ఎన్నో మంచి విషయాలు తెలుసుకోవచ్చని ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. 57వ గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రంథాలయ అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పలుపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్ఐ కృష్ణయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజులు, కస్తూర్భాగాంధీ గురుకుల బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ గౌస్ ప్యారీ విచ్చేశారు.

చాపాడు : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వివిధ అంశాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ వంశీకృష్ణ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. గ్రంథాలయ అధికారి జె శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు పోటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉర్దూ హైస్కూల్ ఉపాధ్యాయులు, పాఠకులు, బిడిసి రవిశంకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **మైదుకూరులో..** మైదుకూరు శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించామన్నారు. మైదుకూరు హైస్కూల్ హెచ్ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. 0

ముద్దనూరు : గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని ఎంఇఒ నాగేశ్వర నాయక్ సూచించారు. స్థానిక ప్రాథమిక స్టేషన్ పాఠశాలలో బుధవారం గ్రంథాలయ అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సాంబశివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగాల : పోటీ ప్రపంచంలో వివిధ అంశాలపై విజ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని ఎంఇఒ-2 రామకృష్ణ పేర్కొన్నారు. ఇప్పట్ల సమీపంలో ఉన్న బాలయోగి బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం, అక్షర పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. గ్రంథాలయ అధికారిని మాధవి, ప్రిన్సిపల్ సత్యవతమ్మ పాల్గొన్నారు.

వేముల : స్థానిక శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయని లైబ్రేరియన్ గంగాధర్ యాదవ్ తెలిపారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, సావిత్రి, చాంద్ బాషా, పాఠకులు లక్ష్మీనారాయణరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆయా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. స్థానిక గ్రంథాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేర్వేరుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వనజా కుమారి, డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారి మాధవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గ్రంథాలయాలపై ఆసక్తి పెంచేందుకు ప్రతి ఎడాది నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, కళాశాల అధ్యాపకులు బాలగొండ గంగాధర్, డాక్టర్ నాగలక్ష్మిదేవి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, పీడీ తేజేంద్ర, బాలుర పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ సురేష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. బుధవారం ప్రొద్దుటూరు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు, రచయిత జింక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం గోపీనాథ్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ పద్మనాభ రెడ్డి, ఆర్‌టిపిపి ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ చాడ మునిరెడ్డి, రిటైర్డ్ జెవివి కన్వీనర్ చంద్రశేఖర్, శ్రీరాములు, గ్రంథాలయ అధికారి తిరుపతమ్మ, పాఠకులు, పోటీలో గెలుపొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : పట్టణ పరిధిలోని రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో జరిగిన 57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో రామేశ్వరం మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యబాబు, వసంతపేట మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుజాతమ్మ, ఈశ్వరరెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం డి.యన్.బేగం, శ్రీరవీంద్ర ఉన్నతపాఠశాల ఖాదర్‌వలి, విశ్రాంత హెచ్ఎం రాజశేఖర్ రాజు గ్రంథాలయ ఆవశ్యకతను తెలిపారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ధృవపత్రాలు, ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత వైమానిక దళ అధికారి వెంకట కొండయ్య, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, రవిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.


కొండాపురం : కొండాపురం శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఆటల పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 రామయ్య, గ్రంథాలయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

మఠంలో హుండీ కానుకల లెక్కింపు

బ్రహ్మంగారిమఠం :జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో బుధవారం హుండీల కానుకల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మల్లిఖార్జున ప్రసాద్, మఠం ఫిట్‌పర్సన్ సి.శంకర్ బాలాజీ, మఠం సిబ్బంది, చెన్నూరు గ్రామానికి చెందిన శ్రీనివాస గోవిందా సమితి కమిటీ సభ్యులు, భక్తులు, పూర్వపు మఠాధిపతుల వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వచ్చిన ఆదాయం రూ.23,04,108 నగదు, ఎనిమిది గ్రాముల బంగారు, వెండి చిల్లర వస్తువులు తూకం 280 గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

గండిక్షేత్రంలో బహిరంగ వేలం

చక్రాయపేట : గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వివిధ హక్కులకు సంబంధించిన సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ జే.వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవ స్థానంలో నిర్వహించు వివా హాలకు, ఇతర శుభకా ర్యాలకు డెకరేషన్ చేయుటకు హక్కు, దేవస్థానం ఆవరణలో పాద రక్షలు భద్రపరచుకొను హక్కు, ఖాళీ ప్లాస్టిక్ సంచులు విక్రయించుటకు హక్కు, అన్నదానానికి అరటి ఆకులు సరఫరా చేయు హక్కు, మామిడి, అరటి తోరణాలు సరఫరా చేయు హక్కులకు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ విజయభారతి పర్యవేక్షణలో హెచ్చుపాటు దారులు వేలంపాటలో దక్కించుకున్నారని తెలిపారు. ఆలయ పాలక మండలి చైర్మన్ కృష్ణతేజ, మాజీ చైర్మన్ వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు వర్తి కేసరి, ఉప ప్రధాన అర్చకుడు రాజా స్వామి, చక్రాయపేట ఏపీజీబీ మేనేజర్ భానుచంద్ర, ఆర్కేవ్యాలీ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


వేలం పాటలో పాల్గొన్న చైర్మన్, అధికారులు

కాలేటి వాగు ప్రాజెక్టును పూర్తి చేయాలి

- శాసనమండలిలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న కాలేటి వాగు ప్రాజెక్టు పనులు పూర్తిచేసి చక్రాయపేట మండల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించాలని శాసన మండలిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి కోరారు. బుధవారం జరిగిన మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలేటి వాగు పనులు 80 శాతం మేర పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులకు రూ.250 కోట్లు నిధులు అవసరమవుతాయని పేర్కొన్నారు. ఆ నిధులను కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ పనుల్లో జరిగిన అవినీతిని వెలికి తీయాలని మంత్రిని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు స్పందిస్తూ నివేదిక తెప్పించుకొని పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. అవినీతిపై విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయులు మాట్లాడుతూ పులివెందుల బీసీ వసతి గృహాల మరమ్మతులకు రూ.కోటి కేటాయిస్తున్నామని ప్రకటించారు. గతంలో పనిచేసిన కడప విద్యాశాఖ రీజినల్ డైరెక్టర్ రాఘవరెడ్డి అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఇందుకు లోకేష్ స్పందిస్తూ 45 రోజుల్లోపు పూర్తి సమాచారం తెప్పించుకొని చర్యలు చేపడతామన్నారు.



ఘనంగా ముగిసిన క్రీడా సమ్మేళనం

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రెండు రోజులుగా నిర్వహించిన వార్షిక క్రీడా సమ్మేళనం బుధవారం ఘనంగా ముగిసింది. వివిధ క్రీడ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ట్రోఫీలు అందజేశారు. షార్ట్‌పుట్, బాస్కెట్బాల్, ఫుట్బాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, లాంగ్ జంప్, రన్నింగ్ రేస్, వాలీబాల్ త్రో, ఫిల్ ది బాటిల్ విత్ వాటర్, షటిల్ రేస్ వంటి 12 ఈవెంట్లలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పుస్తకాలతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమన్నారు. క్రీడా స్ఫూర్తికి దోహదం అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వి.లోహిత్‌రెడ్డి, సిబిఐటి కళాశాల డైరెక్టర్ అడ్మిన్ డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బి.రవీంద్రకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందుబాటులో రాయితీ శనగ విత్తనాలు

పులివెందుల రూరల్ : రాయితీ శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.నాగలక్ష్మి తెలిపారు. మండలంలోని అచ్చవెల్లి, రాగిమనపల్లి గ్రామాల్లో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ, ప్రకృతి వ్యవసాయ అధికారి భాస్కర్‌రెడ్డి శనగ పంటను పరిశీలించారు. శనగ మొక్కలు అక్కడక్కడ చనిపోయాయని, దీని నివారణకు టేబు కొనజోల్ ఒక మిల్లీమీటర్ లీటర్ నీటికి చొప్పున, 19.19.19 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. రాగిమనపల్లెలో రైతు రామాంజుల్‌రెడ్డి మొక్కజొన్న పంటను కూడా సందర్శించారు. కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సుభాన్‌బీ, అచ్చవెల్లి ఐసిఆర్‌పి శివపార్వతి, గ్రామ వ్యవసాయ సిబ్బంది రూపేష్ నాయక్, మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.


ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

అక్రమ టోల్‌గేట్ వసూలు రద్దు చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రపంచ పర్యాటక కేంద్రం గండికోటలో కొద్ది నెలలుగా వసూలు చేస్తున్న అక్రమ టోల్‌గేట్ వసూలు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆ మేరకు బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో సాయిశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గండికోట చూసేందుకు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు వస్తున్నారన్నారు. వారివద్ద గండికోట ప్రవేశంలో వ్యక్తులకు, వాహనాలకు ఒకరేటు, సెలవు దినాలలో మరో రేటు పద్ధతిలో టోల్‌గేట్ వసూలు చేస్తున్నారన్నారు. రోజు వందల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారన్నారు. ఇలా డబ్బు వసూలు చేయడంతో టూరిస్టులు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారులు కోట అభివృద్ధికి వసూలు చేస్తున్నామన్నారు. పురావస్తు శాఖకు సంభందించిన కోటకు రాష్ట్ర టూరిజం వారు వసూలు మరీ విడ్డూరంగా ఉందన్నారు. వసూలు చేయాలని జిఒ ఇచ్చారా, కనీసం రాతపూర్వకంగా అయిన రాసుకున్నారా అని ప్రశ్నించారు. కనీస వసతులు కూడా లేవన్నారు. వసూలు రద్దు చేయకపోతే భవిష్యత్‌లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పర్యాటకులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సురేంద్ర, ఇసాక్ పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మాలధారులకు బుధవారం మధ్యాహ్నం తొండూరు మండలం తేలూరు గ్రామానికి చెందిన బీవీఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేశారు. దాదాపు ఎనిమిది వందల మందికి మధ్యాహ్నం, రాత్రి వేళ భిక్ష ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయంలో అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

బాలకృష్ణ యాదవ్ నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి - చాపాడు

ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎం బాలకృష్ణ యాదవ్‌ను ప్రభుత్వం నియమించడం పట్ల యాదవ సమాజ అన్న సత్రం పాలకమండలి అధ్యక్షులు పెరుగు కృష్ణయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యాదవుల అభ్యున్నతికి కృషి చేస్తున్న బాలకృష్ణ యాదవును డైరెక్టర్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు. పేద యాదవుల అభ్యున్నతికి ఆయన పాటుపడతారని ఆశిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అక్కినేని బాలరాజు, కోశాధికారి మేకల పెద్దన్న, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎనిమిది కాళ్లతో గొర్రె పిల్ల జననం

చక్రాయపేట : మండలం కే రాజుపల్లె గ్రామంలో వినుకొండ రసూల్ గొర్రెల్లో ఒకదానికి బుధవారం ఉదయం ఎనిమిది కాళ్లతో ఉన్న గొర్రెపిల్ల జన్మించింది. ఈ వింత చూడడానికి గ్రామ చుట్టపక్కల ప్రాంతాలైన కె ఎర్రగుడి, కల్లూరుపల్లి, నక్కలదిన్నెపల్లె, మల్లప్పగారి పల్లె, తక్కల్లపల్లె, బురుజుపల్లె, కుప్పం నుంచి ప్రజలు తరలి వచ్చారు.